ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం, 30-1-1977

జీవన ప్రవాహం

గడచిపోయిన దినాలు వాడిపోయిన పువ్వుల్లాటివి. చేయి జారిపోయిన గతాన్ని తలచుకోవటముకన్న రాబోయే భవిష్యత్తుమీద గట్టి పునాదులు వేసుకొంటే మంచిది. పిచి త్రాచుపాము ఖాంటిది. వగబట్టి మరీ కాటేస్తుంది.

నీకు జరిగిన అన్యాయం చిన్నది కాదు. కాని దానికోసము బాధపడుతూ పీటీవితమంతావ్యర్థం చేస్తావా? అవకాశాలు రాకపోతే ఖర్మ అనుకోవచ్చు వచ్చినఅవకాశాలను జారవిడిస్తే అవివేకమవుతుంది.

మధు సంస్కారవంతుడు, విషయాన్ని అర్థంచేసుకోగల వివేకవంతుడు.

నీసంగతి అంతా తెలిసికూడా నిన్ను విశాహము చేసుకొనడానికి ముందుకు వస్తున్నాడు. నీ కన్యతండ్రిగా నా ఆవేదనను మన్ను అర్థంచేసుకో.

జరిగిపోయినది మరచిపోయి నీ భవిష్యత్తును పూలబాటగా మార్చుకో. నేను ఇంతకంటే ఎక్కువ చెప్పలేను.

ఆ! నీవు ఆలోచించుకొని ఈ పాయంత్రాని కల్లా చెప్పు అంటూ చైతన్యతు మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండా రామనాథంగారు బయటకి నడిచారు.

చైతన్య నిరుత్సాహముగా పోఫాలో వాలిపోయింది.ఆమె మనసు గతంవైపు పరుగులు తీసింది.

* * *

హల్లో! శారదా! నవరంగ్‌లో మంచి పిక్చర్ వచ్చింది. మధ్యాహ్నము కాలేజీ ఎగ్గొట్టిపిక్చర్‌కు వెళదాము.రెడీగావుండు అంది చైతన్య. కాలేజీలో అడుగుపెట్టి [illegible] నేస్నేహితురాలితో.

ఎగ్జామ్స్ దగ్గరలో పెట్టుకొని పిక్చర్‌కి వెళతుందట పిక్చర్‌కి.నేనురాలేనమ్మా? బదువుకోవాలి అంది శారద.

ఏం పరవాలేదు లేవోయ్. ఒక్క మూడు గంటల్లో నీచదువుకేమీ అటంకము రాదు. అంతగాకపోతే నీ బుక్స్ సినిమాహాలుకి తీసుకరా. వీలుబారికి నవుడల్లా చదువుదువు గాని. యూనివర్సిటీవస్తు కొట్టేట్టున్నావు నీ లక్షణాలు చూస్తుంటే.అంది చైతన్య పిలానమగా చేతిలో బుక్స్ పూపుతు.

నేను సినిమాకి వస్తాలేగాని అలాంటి శాపాలు మాత్రం పెట్టకు అంది శారద నరదాగా.

క్లాసురూమ్‌లోకి లెక్చరర్ రావటము చూసి ఇద్దరు నవ్వుతూ కాలేజీ బయటి ఆవరణలోకి నడిచారు.

సినిమాహాల్లో చైతన్య ప్రక్కన శారద కూర్చునివుంది. చైతన్యముందు సీట్లో పాడుగ్గా లావుగా ఉన్న యువకుడినిచూసి "ఈ భేతాళుడు ఎక్కడ మండి వచ్చాడే తల్లి! నాకు అసలు కర్టనే కనబడటంలేదు", అంది చైతన్య శారదతో. నేను చెప్పనా అంది శారద.

చెప్పవేతల్లి! తచ్చి పీకడుపున పుడతాను అంది చైతన్య.

అలాంటి పనిమాత్రం చెయ్యకు. నాకు ఆడపిల్లలంటే అసహ్యం అంటూ ముందుకు వంగి "ఏయ్! మిస్టర్! మేము పిక్చర్ చూడటానికి వచ్చాం. మీవెనకాల కూర్చున్న మాకు మీ పర్సనాలిటీ తప్ప పిక్చర్ అసలు కనబడటము లేదు కాబట్టి దయచేసి మీరు సీట్ చేంజ్ చేస్తే సంతోషిస్తాం అంది శారద గదుసుగా.

అతను శారదవైపు కొరకొరచూసూ ప్రక్కనున్న వ్యక్తి నుద్దేశించి రారా! శరత్ మరొకసీట్లోకి వెళదాము అంటూ విసురుగా లేచిపోయాడు.

అతని వెనకనున్న శరత్ శారదవైపు నవ్వుతూ ప్రక్కనే ఉన్న చైతన్యను చూచి తన కళ్లను త్రిప్పుకోలేకపోయాడు. ఇంకా అలాగే చూస్తుంటే సభ్యత కాదనుకొని అబ్బ! ఎంత అందంగాఉంది అనుకొన్నాడు మనసులో.

చైతన్య అతనిచూపులతో ఒక్క క్షణం చూపుకలిపి ఎంత చిలిపిగా నవ్వాడు అనుకొంది.

సోఫాలో వెనక్కి వాలిన చైతన్యకు శరత్‌తో మొదటిపరిచయము జ్ఞాపకము వచ్చి కళ్ళుచెమ్మగిల్లినాయి. క్రైయిన్‌లో అనాటి శరత్ సంభాషణ ఒక్కసారి చైతన్యమనస్సుక్షణంలో పెదిలింది.చైతన్య కుర్చీక్లాసు కంపార్టుమెంట్‌లో కూర్చొని కిటికీలోనుండి చూస్తూ ఆలోచిస్తూంది. రైలు చైతన్యలోని ఆలోచనా స్రవంతి వేగాన్ని అందుకోటానికి చెట్లు గుట్టలను అధిగమించిపరుగులుతీస్తూ ఆ ఆలోచనా ప్రవంతిలోఅందుకోలేక శక్తి లేక జీవముతో గుప్పుగుప్పున పొగ వదులుతూంది.

అత్తయ్య తనిపోయాకతని టెలిగ్రాం ఇస్తే తాను ఒక్కతే మద్రాసు వెళ్ళుతుంది.

సీరియస్‌గా ఉందని టెలిగ్రాం ఇవ్వగానే నాన్నగారు వెళ్ళారు.

తాను అప్పుడు పరీక్షలని ఇంట్లోనే ఉంది.

మద్రాసు మహావట్టణములో స్టేషన్‌కి ఎవ్వరూరాకపోతే తానుఒక్కతే ఇంటికి వెళ్ళగలదా!

ఇలా ఆలోచనలతో మునిగితేలుతున్న చైతన్య కాలిమీద "దభీ"

కె. సీత

మంటూ పైనుండి సూట్ కేసు పడేసరికి 'అమ్మా!' అంటూ కాలిని పైకి తీసుకొంది.

ఆలెరె! దెబ్బతగిలినట్లుందే! అంటూ ముందుసీట్లోని అతను పరికగా చైతన్య కాలిని చూచి "అయ్యో! రక్తముకూడా వస్తూందే" అంటూ, తన బ్యాగ్‌లోనుండి అయోడిన్ తీసి చైతన్య కాలికిరాస్తూ. మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుంది మేడమ్" అన్నాడు.

అవును ఎక్కడోచూసిన ముఖములా ఉంది. జ్ఞాపకము రావటములేదే ఏమిటబ్బా అనుకుంది తానుకూడ.

ఆ! అన్నట్లు ఆరోజు ఏక్చర్‌హాల్లో కదా మిమ్మల్ని చూసింది. మీఫ్రెండ్ మావాడిని హడలకొట్టేసింది. బహుశా ఇప్పటికి నేను జ్ఞాపకము వచ్చియుంటాను అన్నాడు శరత్.

ఓహో!ఆ భేతాళుడి ఫ్రెండా ఈ మహానుభావుడు అనుకుంది చైతన్య.

ఆ రోజు పంక్చుటల జ్ఞాపకమొచ్చి నవ్వుకుంది చైతన్య.

ఆనవ్వుచూసి పిరవశుడై పోయాడు శరత్. ఆనవ్వు శాశ్వతముగా తనదయితే ఆమె అందము ఎప్పటికి తనదయితే ఓహో! ఎంత అదృష్టము. ఆఅదృష్ట శిఖరాలు తాను అందుకోగలడా! కేవలం ఒక్క పరిచయముతో తాను ఆశలు పెంచుకోవటము ఆరోగ్యకరము కాదేమో.....

"మీ మిత్రుడు బాగున్నాడా". అన్న చైతన్య పలకరింపులతో ఈ లోకములోకి వచ్చి.

"అబ్బ! మీకు మాటలుకూడా వచ్చా" అన్నాడు శరత్ కొంటెగా.

ఇంకానయం. మీరు మనిషేగా? అని అడగలేదు. అంది చైతన్య.

ఆ మాటలు అడగనులెండి. ఎందుకంటారేమో. మనిషిలోని అవయవాలు కోసి, కోసి, వాటి రూపాలు చూశాను. అవి అన్నీ మీలో మూర్తీభవించివున్నాయి. కాబట్టి ఆమాట అడగనుగాక అడగను.

అన్నట్లు నన్ను పరిచయము చేసుకొనలేదు కదా! నాపేరు శరత్‌చంద్ర ఎం.బి.బి.యస్ హైదరాబాద్‌లోనే ఉద్యోగం చేస్తున్నాను. మరి మీ పరిచయ భాగ్యంకలగజేస్తారా అన్నాడునవ్వుతూ.

ఓ.యస్. తప్పకుండా నాపేరు చైతన్య బి.ఎ. రెండవ సంవత్సరం చదువుచున్నాను సిటీ కాలేజీలో, ఇక పోతే మా నాన్నగారిపేరు పురుషోత్తమరావుగారు. రిటైర్డ్ జడ్జి అంది చైతన్య.

ఓహో! మీరు పురుషోత్తమరావుగారి అమ్మాయా. మరిచెప్పరేమండి. ఆయన మాకుటుంబానికి చాలా పన్నిహితులు.

మానాన్నగారు ఆయన చిన్నతనంలో కలసి చదువుకొన్నారట.

పైగా ఏవో దూరపు చుట్టరికం కూడా వుందని మా అమ్మగారు అంటుండేవారు.

ఇంతకి మీరు ఎక్కడికెళుతున్నారు అన్నాడు శరత్ సీట్లోనుంచి ముందుకు వంగుతూ.

నేను మద్రాసు వెళుతున్నాను. మా అత్తయ్య ఆరోగ్యం బాగులేదటఅంటూ చైతన్య జరిగిన విషయాన్ని క్లుప్తంగా చెప్పింది.

"ఆపెద్దమహానగరములో స్టేషన్‌కి ఎవ్వరూ రాకపోతే ఇంటికి వెళ్లగలవా! అన్న అనుమానము. ఎలా వెళతానో, భయమేస్తుంది" అంది చైతన్య దిగులు ముఖము పెట్టి.

ఇంతకి మీరు ముందుగా ఉత్తరం

(మిగతా 4వ పేజీలో)

అర్ధరాత్రి సూర్యుడు

—జక్కని వెంకటరాజం

అర్ధరాత్రి సూర్యుడుదయించాడు
అఖిలలోకానికి వెలుగునందించాడు
అందరూ కళ్ళు తెరవండి!
మనకోసం
మన చీకటి బ్రతుకుల్ని వెలిగించడం కోసం
చీకటిలో సూర్యుడుదయించాడు
చేతనాచేతనాన్ని ప్రతిష్ఠించాడు
మనల్ని బోధకుతింటున్న
దళారీ, దగుల్బాజీ వర్గాల
పనిపట్టడానికి. మన నీడు తట్టడానికి
అర్ధరాత్రి సూర్యుడుదయించాడు
అందరూ కళ్ళు తెరవండి!
పవిత్రమైన మన ఆశయాలకు
ప్రాణం పోయడానికి
కూడూ, గుడ్డా కరువైన నీకూ, నాకూ
తోడుగా నిలవడానికి
సమాజ రక్తాన్ని పీడుస్తున్న
తిమిర శక్తుల్ని
క్రమ శక్తిని దోస్తున్న
దమన నీతి సుప్తుల్ని
తన ప్రచండ కిరణాలలో
దహనం చేయడానికి
అర్ధరాత్రి సూర్యుడుదయించాడు
అందరూ కళ్ళు తెరవండి!
మనపాలిటి ప్రాణదాతగా
మన జీవన శుభ్రపదాతగా
సమసమాజ స్థాపనకు
సంకేతంగా
అర్ధరాత్రి సూర్యుడుదయించాడు
అందరూ కళ్ళు తెరవండి!

'సర్వేజనాస్సుఖినోభవంతు'

ప్రతిదినపు గంటలు కావస్తోంది. ఉద్యోగస్థులు [illegible] రిక్షాలలో సంతకాలుచేసినతాళాలికొడుతూ కూర్చున్నారు. అంతలో ఆఫీసరైన సన్యాసిరావు రావడంతో అందరూ నిశ్శబ్దంగా తమపనిలో లీనమై పోయారు. సన్యాసిరావు ఆఫీస్ గదిలోకి వెళ్ళి పేపర్ చదువుతూ కూర్చున్నారు. అంతలో నీరసం పాటపాడుతూ వస్తున్నట్టు గమనించాడు సన్యాసిరావు.

"వాతాపి గణపతిం భజేహం అంటే ఎలాగయ్యా నీరసం. పొద్దస్తమానం వాతాపి...వాతాపి అంటూ కూర్చుంటే తిన్నది కాస్తా అరిగి పోతుందేకాని" అంటూ మాట్లాడుతున్న సన్యాసిరావును చూడగానే సినిమా రీల్ కట్టయినట్లు నీరసం మధ్యనే ఆపేసాడు.

"అయ్యా సన్యాసిరావుగారు మీకు ఆఫీసర్‌గా ప్రమోషన్ రావడం, అది మనపట్నంలోనే రావడం వల్ల ఏవీరీ వెళ్ళినా, ఏనోట విన్నా రామభజన మరచి మీభజనే చేస్తున్నారనుకో. మనుషుల్లో దేవుడవయ్యా! దేవుడవు. హరిజనవాడకు రోడ్డు వేయించావని, ముఖ్యమంత్రి గారితో చెప్పి హాస్పిటల్ కట్టిస్తున్నావని. కూడు లేనివాళ్ళకు, గూడు లేనివాళ్ళకు సన్యాసి మఠం కట్టించి నప్పటి నుండి జనంలో మీపేరు, పత్రికల్లో మీవర్ణనలు చూస్తున్నప్పుడు తన్మయత్వంలో నేనెక్కడ ఉంటానో మర్చిపోతాను.

"అయ్యా నీరసం భజ్రాజు పొగడ్తలు కట్టిపెట్టి వచ్చిన పనేందో చెప్పు. నాకొరకు బయట జనం ఉండొచ్చు."

"సన్యాసిరావు గారు మీ కొరకు రెండు వారాల నుండిరోజూ వచ్చి పోతున్నాను. నాబస్సు కిరాయలు ఎంతో అడుగుతారా? అయినా మీరెందుకడుగుతారు నేనే చెబుతాను. నా తెలివి మందా రోజు పోను కూడా చేసేవాన్ని. మీరున్నా లేరని చెబుతారని రోజూ వచ్చి పోయేవాన్ని."

నాళేశ్వరం శంకర్

నీరసం నిపునేంటోచెప్పు. అలా వాగటానికి కాస్త అడ్డుపడ్డుండాలి. చిన్నతనం నుంచి చెవ్వులో పెట్టినవిద్యన్నట్టువాగటం నీకుఅలవాటుపోయిందినాకు ప్రమోషన్ వచ్చినప్పటినుంచి ప్లీజ్ అనేమాట ఉపయోగించ లేదు కాని ప్లీజ్ వచ్చిన పనేమిటో చెప్పనాకు చాలా పనులున్నాయి.

"సన్యాసిరావు గారు మావాడు నిఖిల్ లేడు మీరు చాలాసార్లు చూసి ఉండచ్చు. మీ నాన్నగారి బంధువు యం.యల్.ఎ.గా నిలబడి నప్పుడు మావాడు తిండి, నిద్దురా రెండు మానేసి ఎంత తిరిగాడనుకున్నారు.

"నీరసం నేను తిరగ లేదంటానా. నిఖిల్ లేకపోతే మానాన్న బంధువు ఓటమి కాదు గదా యీ నిఖిలంలో నాకు యీ స్థానం ఉండేదే కాదు". అసలు నిఖిల్‌కు ఏమయింది?

"వాడు బి.ఎ పాసయి ఐదుసంవత్సరాలయింది.వాడికి ఉద్యోగం చూసి పెట్టమంటే ఉద్యోగాలు వెళ్ళినప్పుడు దిగ్గీ సరిపోదని. దిగ్గీ సరిపోయినప్పుడు ఉద్యోగాలు లేవని చెబుతారు. వాడికి ఉద్యోగం లేకపోతే బ్రతికే వాడిలాలేడు సన్యాసిరావు గారు వాడికి సరిపడే ఉద్యోగం చూయిస్తే ఏడుకొండల వాడి వుదుమార్చి మీ పుదోకు రోజూ బండం పెట్టుకుంటాము. ఈమేలుచేస్తే వచ్చేజన్మలో మీకు ఋణపడి ఉంటాం"

"నీరసం నేనొక మాట చెబుతాను వింటావా.నాల్గు లక్షలు మీవి కావనుకుంటే ఉద్యోగం ఏ వాడి గడపమందు వాలుతుంది. నాల్గు లక్షలు యీ వారంలో సర్దుకురా. పైవారంలో ఉద్యోగం ఎలారాదో నేను చూస్తాను" అంటుండగానే "సార్ మీకొరకు ఎవరో వచ్చారు. వారికి చాలా పనులున్నాయట. ఒక్క నిమిషం మాట్లాడి వెళ్లిపోతారట రమ్మంటారా" అంటూ అటెండర్ ఆటంకం మాటలో నీరసం, సన్యాసిరావుల సంభాషణలకు ఆటంకం కలిగింది.

నమస్కారం అంటూరెండు చేతులు ఆకాశం పైకెత్తుతు సర్వాంతర్యామి రావడంతో నీరసం గుండె పడిపోయినట్లయింది. వెళ్లిపస్తాను సన్యాసిరావు గారు మావాన్ని మర్చిపోకు అంటూ

(మిగతా 4వ పేజీలో)

అలీయావర్‌జంగ్

[అలీయావర్‌జంగ్ ప్రముఖ దేశభక్తుడు, పరిపాలనాదక్షుడు, విద్యాసేత్త. భారత ప్రభుత్వం ఆయనకు మొన్నటి రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా పద్మవిభూషణ అవార్డును ప్రకటించినది.
-సం.]

విద్యా, పరిపాలనా రంగాలలోనే గాక దేశభక్తికి వాసికెక్కిన కుటుంబం అలీయావర్‌జంగ్‌ది. ఆయన తాత ఇమాదుల్ ముల్క్ పేరుమోసిన పండితుడు. రాజకీయవేత్త. కలకత్తా విశ్వవిద్యాలయంలో పట్టభద్రుడై న్యాయశాస్త్రరంగంలో ప్రవేశించాడు. ఆయన వ్రాసే సంపాదకీయాలు ప్రజలల్లానికి సత్పథప్రదర్శకంగా ఆ పత్రిక నుండి తప్పుకోవలసి వచ్చింది. కొంతకాలం లక్నోలోని కానింగ్ కళాశాలలో అధ్యాపక పదవి చేపట్టి అరబ్బీ భాషను బోధించేవాడాయన తరువాత అయన కీర్తిపతాకలు భారతదేశంలోను విదేశాలలోను వ్యాపించాయి కొంతకాలానికి హైదరాబాద్ వచ్చాడు. ఇక్కడ అనేక ఉన్నతోద్యోగాలు చేసాడు. నిజాం మహబూబు అలీఖాన్, నిజాం ఉస్మాన్ అలీఖాన్ బహాదుర్‌లు ఆయన స్వతంత్రాభిప్రాయాలను గౌరవించి అనేక బిరుదు లిచ్చి సత్కరించారు. నవాబు సర్ అక్బర్ జంగ్, ఇమాదుద్దౌలా, ఇమాదుల్ ముల్క్ బిరుదులు వాలిచ్చినవే. ఆ కాలంలో సెక్రటరీ ఆఫ్ స్టేటుగా ఉన్న లార్డ్ మార్లే వర్డ్ సంభాషణలుగా నియమితుడైన తొలి భారతీయులో అయన ఒకడు. అలీయావర్‌జంగ్ తండ్రి ఖదీర్‌జంగ్. సైద్యశాఖలో ఉపదైరెక్టరుగా పని చేసాడు తల్లి శ్రీమతి ఖదీజాబేగం. తొలి ముస్లిం పట్టభద్రురాలు. అయన సోదరి లండ్రప్రదేశ్ మాజీ మంత్రి శ్రీమతి మాసూమాబేగం. భారతదేశ మంతటిలో మంత్రిత్వ గౌరవం పొందిన తొలి ముస్లిం మహిళ. ఆమె భర్త డా॥ హుసేన్ అలీఖాన్. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంగ్లభాషకు ఆచార్య పీఠం వహించాడు. ఇంగ్లీషుభాషలో గొప్పపండితుడు. ఆర్థర్ బాలియాన్ రచించిన ఒకగ్రంథంలోని భాషాదోషాలను ఎత్తిచూపగా నాటి దాత్పర్యమంత్రి సర్ రిచర్డ్ బ్రంట్ అన్యభాషలోగల అయన పాండిత్యానికి ఆశ్చర్యపడిపోయాడు. బూర్గుల రామకృష్ణారావు డా॥ హుసేన్ అలీఖాన్‌ని తన గురువుగా భావించేవాడు. పెదతండ్రి జైన్‌యార్ జంగ్ పి. డబ్ల్యు. డి. మంత్రి. హైదరాబాద్ ప్రభుత్వ ఏజెంటు జనరల్‌గా ఢిల్లీలో పనిచేస్తున్న కాలంలో ప్రధాని నెహ్రూ అభిమానానికి పాత్రుడై పోలీసువర్య తరువాత సైనికపరిపాలనలోను, వెల్లోడీ మంత్రివర్గంలోను మంత్రిగా పనిచేసాడు. జైన్‌యార్ జంగ్ కొడుకు సాదత్ అలీఖాన్ పార్లమెంటు సభ్యుడై. విదేశాంగశాఖలో ప్రధాని నెహ్రూకు పార్లమెంటరీ కార్యదర్శిగా పనిచేసి ఇరాక్‌లో భారత రాయబారివదవి నిర్వహించాడు. అలీయావర్ జంగ్ వంశంలో అఖిల్‌జంగ్ పి. డబ్ల్యు.డి. మంత్రిగాను, మహ్దయార్ జంగ్ విద్యామంత్రిగాను పనిచేసారు. గుజరాత్ గవర్నరుగా పనిచేసిన పద్మవిభూషణ్ నవాబు మెహదీ నవాజ్ జంగ్ అయన దగ్గరి బంధువే. ఈ విధంగా అలీయావర్‌జంగ్ కుటుంబం వారు రాష్ట్రానికి, దేశానికి ఎంతో సేవ చేసారు.

అలీయావర్‌జంగ్ 1905ఫిబ్రవరి 16న హైదరాబాద్‌లో జన్మించాడు.నిజాం కళాశాలలో చదువు ముగించుకొని,అక్సఫర్డ్ లోనిక్వీన్సుకాలేజినుండిపట్టభద్రుడయ్యాడు హైదరాబాద్‌కు రాగానే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చరిత్రశాఖలో ప్రొఫెసరుగా చేరాడు. తరువాత ప్రచారశాఖలో డైరెక్టరు పదవి చేపట్టాడు. ప్రచార, హోం, జుడిషియల్ శాఖల మంత్రిగా పనిచేసాడు, నిజాం నవాబు స్వాతంత్ర్యపు వెర్రికేకలు వేస్తున్నకాలంలో ఆయనతో అభిప్రాయ భేదంవచ్చి కొలువుచాలించుకొన్నాడు. పోలీసుచర్య జరుగుతున్న రోజుల్లోని ఒక అద్భుత సంఘటనను అలీయావర్ జంగ్ బయటపెట్టాడు. ఆయన రిజైన్ విక్రాంతి జీవితం గడుపుతుండగా అకస్మాత్తుగా ఒకరోజు షా మంజిల్‌కు పిలుపు వచ్చిందట. ప్రధాని లాయకలీ చుట్టూ హైదరాబాద్ ప్రభుత్వ సైనికాధికారులున్నారు. జనరల్ ఎల్‌ద్రూసు కూడా అక్కడే ఉన్నాడు. వీరంతా హైదరాబాద్ రాష్ట్రపటాన్ని పరిశీలిస్తున్నారట. చలువపొరు దరించి చేతిలో కర్రపట్టుకొని ఉన్న లాయకలీ జనరల్ రోమెల్ వ్యంగ్య చిత్రంలా కనిపించాడట. హైదరాబాద్‌కు ఎనభై మైళ్ళ దూరంలోగల బీదరు భారత సైన్యాల చేతుల్లోపడి తమ సైన్యం తిరోగమిస్తుంటే ఇక్కడ వీరు షా మంజిల్‌లో కూచుని యుద్ధతంత్రాలు చర్చిస్తుండటం అలీయావర్ జంగ్‌కు ఆశ్చర్యం కలిగించిందట.

స్వాతంత్ర్యానంతరం అలీయావర్ జంగ్ 1948 నుండి 1952 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్‌గా పనిచేసాడు. ఆయన నాసర్‌కు అత్యంత సన్నిహితుడై ప్రధాని నెహ్రూలో నాసర్‌కు స్నేహం కుదుర్చుటలో కీలక పాత్ర వహించాడు ఆయన కృషి బాండుంగ్ సమావేశంలో ఫలించింది. రాయదారిగా ఆయన పంపే పత్రాలుమధ్యవర్తుల ప్రమేయంలేకుండా నరాసరి ప్రధాని నెహ్రూకే అందుచుండేవి ఓల్‌గ్రేవ్‌లో రాయబారిగాఉన్న రోజుల్లో భారత యుగోస్లావియాల మధ్య అలీన విధాన ప్రాతిపదికపై స్నేహ సంబంధాలకు కృషి సల్పాడు జాన్సన్ మంత్రివర్గంలో ఆయన వాషింగ్టన్‌లో మనరాయబారిగా పనిచేసాడు.

దౌత్యరంగంలో అలీయావర్‌జంగ్ చేసిన సేవ అంతా ఒకఎత్తు. అలీఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయానికి వైస్‌చాన్సలరుగా చేసినసేవ ఒకఎత్తుగా పేర్కొనక తప్పదు. అప్పటి కేంద్ర విద్యామంత్రి ఎం.సి. ఛాగ్లా అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీని మలోన్నత స్థితుల నుండి దూరంగా ఉంచటానికి ఒక కొత్త నియమావళిని రూపొందించి, దాన్ని అమలుపరుచటానికి మనదేశ లౌకిక విధానాన్ని పరిత్యాగంగల ప్రముఖ విద్యావేత్తకోసం చెదురుతున్నాడు. అయన దృష్టి అలీయావర్‌జంగ్‌పై పడటం సహజమే. ప్రధాని లాల్‌బహాదుర్‌శాస్త్రి ఆహ్వానంపై అయన అలీఘడ్ ముస్లిం యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ పదవిని 1965లో చెబట్టి ఎంతో సాహసోపేతమైన పనికి పూనుకొన్నాడు. అయన సమ్యలర్ విధానాలు మలోన్నతమైన కొందరు విద్యార్థులకు నచ్చలేదు. ఒకరోజు దుండగులు వైస్‌చాన్సలర్ బాంబరులో ప్రవేశించి వైస్‌చాన్సలర్‌ని చావమోదారు. పనిపోయాడని భావించి విడిచిపెట్టిపోయారు. అలీయావర్‌జంగ్ ప్రాణంపడిచిపెట్టటానికైనా సిద్ధమైనాడు కాని అనుమిమ్మని లౌకిక సిద్ధాంతఇమ పీడలేదు. జాతీయ విద్యా కేంద్రాలు మత సామరస్యానికి పుట్టినిట్లగా భావించాలని అయన సిద్ధాంతం. 1968లో వైస్‌చాన్సలర్ పదవీపరిమాణ తరువాత అలీయావర్‌జంగ్‌ను వాషింగ్టన్‌లో మనరాయబారిగా నియమించారు. ఆరోగ్యకారణాల వలన 1971లో ఆపదవినుండి తప్పుకొన్నాడు. నాటి నుండి మరణించే నాటివరకు 7 సంవత్సరాలు మహారాష్ట్ర గవర్నరుపదవిలో బొంబాయిలో ఉన్నాడు ఎస్సైలంగాలలో ఎన్నేసి ఉన్నత

(మిగతా 5వ పేజీలో)

జి. వెంకటరామారావు

దేశానికే ప్రథమమైన సాయం కళాశాలను స్థాపించి ఉద్యోగస్థులకు ఉన్నత విద్యావకాశాలను అయన కల్పించాడు. సైఫాబాద్ సైన్స్ కళాశాల అప్పుడే ఏర్పడింది. ఉ. కి. మహిళాశాలకు రెసిడెన్సీ భవనాలు ఆయన కృషివల్ల లభించినవే. ఈ కాలంలో అలీయావర్ జంగ్ ప్రధాని నెహ్రూ అభిమానానికి పాత్రుడైనాడు. 1950,1952,1958,1954 1956లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలలో భారత ప్రతినిధివర్గ సభ్యుడుగాను, 1956,1957లో ఉపనాయకుడుగాను పాల్గొన్నాడు. 1956లో ఐక్యరాజ్యసమితి యొక్క అగ్నేయాసియా ఆర్థికాభివృద్ధి సంఘానికి (SUNFED) అధ్యక్షుడైనాడు. ఐక్యరాజ్య సమితి సమావేశాలను శ్రద్ధలో పరిశీలించి పూర్తిగా అనగాహన చేసుకొన్న వారిలో అయన ఒకడనిఐక్యసమితిలోఅలీయావర్జంగ్‌కు పేరువచ్చింది.

దౌత్యరంగంలో అలీయావర్జంగ్‌వలె ప్రముఖ స్థానాలనలంకరించిన వారు మన దేశంలోనే అరుదంటే అతిశయోక్తి కాదు. బ్యూనోస్ ఐర్స్ (అర్జెంటైనా రాజధాని), కైరో, బిల్‌గ్రేడ్, పారిస్, వాషింగ్టన్‌లలో అయన ఎంతో సమర్థవైన రాయబారిగా పేరుతెచ్చుకొన్నాడు. ఏలాస్ చివరిరోజుల్లో అయన అర్జెంటైనాలో భారత రాయబారిగా ఉన్నాడు. అరోజుల్లో ఈ అర్జెంటైనా నాయకుడు దర్శించిన ఒకేఒక విదేశ కార్యాలయం భారత దౌత్య కార్యాలయమే. అయన కైరోలో భారతరాయబారిగా ఉన్నప్పుడు జనరల్ నజీబ్‌పై తిరుగుబాటు సల్పి కర్నల్‌నాసర్ ఈజిప్టు అధ్యక్షుడైనాడు

[illegible]

నియా విశ్వవిద్యాలయంవైస్‌చాన్సలర్‌గా పనిచేసాడు. ప్యూడల్ వ్యవస్థనుండి ఆధునాతన పద్ధతిలో ఉస్మానియాను రూపుదిద్దటంలో అయనకు గొప్పపేరు వచ్చింది. హైదరాబాద్ రాష్ట్రంలోనేగాక

(మిగతా 5వ పేజీలో)

పిల్లలలో చాలమంది [illegible]
కాల్షియం-శాండోజ్ బిళ్ళలు
భారతదేశంలో చాలమంది పిల్లలలో కాల్షియం కొరత ఉంది
మరి మీ పిల్లలలో కూడానా? మీ పిల్లలకు కావలసిన కాల్షియమ్ పోషణ వారి పళ్ళకూ, ఎముకలకూ లభిస్తోందా అన్నది మీరే చూసి చెప్పగలరు. వారిలో అందరూ రోజుకు చెరో 3 పెద్ద గ్లాసుల పాలు తాగుతున్నారా? లేదు! అయితే వారికి కాల్షియమ్-శాండోజ్ బిళ్ళలు తప్పనిసరిగా కావలసిందే.
కాల్షియమ్-శాండోజ్ గట్టిపళ్ళు, దృఢమైన ఎముకలు పెంపొందేందుకు తోడ్పడుతుంది. విటమిన్ సి, డి, బి12లో బలవరచబడి, రాస్పబెర్రీ రుచిగల కాల్షియమ్ శాండోజ్ బిళ్ళలు బలే రుచికరమైనవి. పిల్లలు అవంటే ముచ్చట పడతారు.
కాల్షియమ్-శాండోజ్—ప్రపంచంలో మేలైన కాల్షియమ్
స్విట్జర్‌లెండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది.
పి పిల్లలకు రోజూ కనీసం 4 కాల్షియమ్-శాండోజ్ బిళ్ళలు కావాలి-2 బిళ్ళలు ప్రతిపాలి లోనికి మింగండి
కాల్షియం-శాండోజ్
గట్టి పళ్ళు, దృఢమైన ఎముకలకోసం
SANDOZ
daCunha/CS/19 74

శ్రీమద్రామాయణ మధురస నిష్యందిని-15

హిరణ్య విద్య

ధనసముపార్జన వలననే లోకమున దారా పుత్రాపౌత్రాదికములగు సంతానముల సంతోషింపజేసి, గృహస్థులై జనులు సుఖించుచున్నారు. ఈ ధన సంపాదనకు లౌకికమార్గము ఉద్యోగమో - వృత్తియో అవలంబించుట. "ఉద్యోగినం పురుషసింహము పైతలిక్ష్మీ"-"ఉద్యోగంపురుషలక్షణం" మున్నగు లోకోక్తులీయంశమునే విశదీకరించును. అ కరములనుండి స్వర్ణము-మణి మాణిక్యములు సంగ్రహించుట ధనసంపాదన కవలంబింపబడు ఉపాయాంతరము.

ఇది ఈ కాలమున ప్రభుత్వ వరమగు వ్యాపారముగా పరిణమించుట వ్యక్తికిందు ప్రవేశార్హత లేదు. అలౌకిక మార్గము కృత్రిమసాధనముల సహాయమున-ఓషధ్యాదులవలన, మణి మంత్రాదులవలన. హిరణ్యము సుత్పాదింపగల్గుట. ఇది సులభ సాధ్యమగుచో జనులందరీ మార్గము ననుసరింతురు. అట్లందరు నాశ్రయించినచో లోకవ్యాపారము, ఉద్యోగ వృత్తులు-నాశనమై దేశము నిర్వీర్యమగునుగాన ఈ మార్గము సులభసాధ్యమైనను, కొందరకు మాత్రమే పరిమితమై యుండవలయును. దాన నే ఈ విద్యగోప్యాతి గోప్యముగా నుంచబడియున్నది.

శ్రీ విద్య-వాదవిద్య మున్నగు నామములతోనున్న ఈ హైమవతీ విద్యకును పేరుమోలి మూలములు, శుక్లేతము లోని దేవీ సూక్తములోను, శ్రీసూక్తములోను, కృష్ణ యజుర్వేదమునను ఈవిద్యారహస్యము నిక్షిప్తమైయున్నది హిరణ్య విద్య యనగా ఇంగిలీకము నుండి పాదరసమునుదీసి, కొన్ని మూలికలతో మర్దించి, శుద్ధిజేసి, మరికొన్ని మూలికల సాయమున, కొన్ని ప్రత్యేక

పయిడిపాటి వేంకటరంగారావు

ప్రక్రియలతో, లోహగ్రాస గ్రహణ శక్తి నేర్పరచి, ఇంకను కొన్ని మూలికలతో దానిని భస్మముజేసి, మరికొన్ని రసాయనిక పదార్థముల [మణిశిలతాళకము-అభ్రకము, గంధకము-పాషాణము మున్నగునవి] భస్మములతో గలిపి, ఈ భస్మమును, దానిని గరగించి దానిలో గలిపినందువలన - బంగారము తయారుజేయు పద్ధతి.

ఇటవొక అక్షేపణ-పవోషధులుమూలకముల స్వభావాదులను అణుసంయోగమున-మార్చగల్గునా యనునవి-ఉత్పన్నమగును. రసవాదవిద్య [యనగా పవోషధీ మూలికల సంబంధమువలన స్వర్ణము తయారుచేయుట.] అసంభవము గాదు. మూలకమును, అణువిచ్ఛేదనమున వానిలోని భాగములను కదలించినను - మరొక మూలకముగా మార్చుజేయుట అసాధ్యమని వాదించు శాస్త్రవేత్తలు-పవోషధుల అపారశక్తిని గానకున్నారు.

ప్రకృతిలో లభించు పవోషధులలో [మూలకములేగాక] రస -విష-గంధీ కాదులున్నవనియు, అవి రసాయనిక ప్రక్రియలు జరుపునవనియు వృక్ష శాస్త్రజ్ఞులు వివరింతురు. అట్టివో మూలకములు పరివర్తన. సులభసాధ్యమగును. పొన్నగంటికూర యందు స్వర్ణము - పొట్లకాయలో రజతము - గోగుకూరలో ఇనుము-కోడిగుడ్డులో నెక్కువ భాగము గంధకము గలవనియు, వానిని విడదీయుట సాధ్యమనియు ఎరుగుదుము. మైలతుత్థమును, కుంకుడుగాయకు రసముతోగలిపి,

(శేష పేజీ తరువాయి)

ప్రాయలేదా! అయినా పర్వాలేదులెండి. ఎవరూ రాకపోతే మిమ్మల్ని ఇంటికి తీసుకు దార్యత నాది అన్నాడు శరత్.

'హమ్మయ్య'. అనుకుంది చైతన్య. మద్రాస్ స్టేషన్ వచ్చింది.

కాని అక్కడికి ఎవ్వరూ రాలేదు. శరత్ టాక్సీలో చైతన్యను ఇంటి దగ్గరదింపి "వస్తాను" అన్నాడు టాక్సీలో

సంగారెడ్డి మున్సిపాలిటీ

కార్యాలయం

నెం. సి 1/2164/76 తేది 25-1-77

ప్రకటన

సంగారెడ్డి మున్సిపాలిటీ వార్డ్ టైమ్ టైపిస్ట్ సర్వేయర్ పదవికి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఎల్. సి ఇ లేదా ఐటిఐ డ్రాఫ్ట్స్ మన్ డిప్లమా కలిగియున్నవారు పూర్తి వివరాలతో దరఖాస్తులు 15-2-77 వరకు పంపవలెను.

కమీషనర్ అండ్

స్పెషల్ ఆఫీసర్,

సంగారెడ్డి మున్సిపాలిటి

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

వేలము ప్రకటన

మహబూబ్‌నగర్ డివిజన్‌కు చెందినటు వంటి యిప్పు పుష్పం, సార ఎప్పు మరియు మామిడి పండ్ల యూనిట్లు 1977 సంవత్సరమునకుగాను తేది 5-2-1977 ఉదయము 11.00 గంటల నుండి అటవీ శాఖాధికారి కార్యాలయము, మహబూబ్‌నగర్ నందు అటవీశాఖాధికారి. మహబూబ్‌నగర్ గారు లేక వారు నియమించిన యేఅధికారిఅయిన వారిచే వేలముచేయబడును వేలము చేయబడు యూనిట్ల పూర్తివివరములు మరియు వేలపు నిబంధనలు అటవీశాఖాధికారి. మహబూబ్ నగర్ కార్యాలయమునుండి పొందవచ్చును

(సం)

డివిజనల్ అటవీ శాఖాధికారి

మహబూబ్‌నగర్

ప్రకటన

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు, రెండవ అసిస్టంట్ జడ్జి కోర్టులో-

ఒ.ఎస్. నెం. 1255 ఆఫ్ 74

ఏ.పి. స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్... వాది

మరియు

1. బుచ్చంగారి వీరాగౌడ్ తండ్రి రాయగౌడ్. గజులపల్లిగ్రామం, దొమ్మట్. సిద్దిపేటతాలూకా, మెదక్ జిల్లా
2. మాల లింగయ్య తండ్రి రామయ్య, దొమ్మట్, సిద్దిపేటతాలూకా, మెదక్ జిల్లా

... ప్రతివాదులు

మీవద్ద నుండి రు. 1848-20 వసూలు చేసుకొనుటకుగాను పైన పేర్కొన్న వాది మీపైన కేసు దఖలుపరిచివున్నారు. కావున మీరు 10-2-77 తేదీ ఉదయం 11 గంటలకు కోర్టులో హాజరై సమాధానం యివ్వవలెను.

పైన పేర్కొన్న తేదీన మీరు కోర్టుకు హాజరు కానియెడల కేసువిచారించి మీ పరోక్షంలో నిర్ణయించబడును.

కోర్టు అనుమతిన

ఎస్. వెంకటరెడ్డి,

అడ్వొకేట్.

ప్రకటన

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు రెండవ అసిస్టెంట్ జడ్జి కోర్టులో

ఒ. ఎస్. నెం. 836 ఆఫ్ 1975

ఏ.పి. స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్... వాది

మరియు

1. జి. శాయిరెడ్డి (క్షిత్రేషులు)
2. జి. విద్యారెడ్డి తండ్రి అయ్యపరెడ్డి. పెద్దమనలూర్ గ్రామం – కొల్లాపూర్ తాలూకా, మహబూబ్‌నగర్ జిల్లా-
3. జి. రామిరెడ్డి, తండ్రి కే.వి. శాయిరెడ్డి పెద్దమనూర్ గ్రామం, కొల్లాపూర్ తాలూకా, మహబూబ్‌నగర్ జిల్లా.

(1వ ప్రతివాదికి చట్టబద్ధమైన ప్రతినిధులు)

..ప్రతివాదులు

మీవద్దనుండి రు. 2 156-58 పైసలు వసూలు చేయబడగాని పైన పేర్కొన్న వాదిమీపైన యీకోర్టులో కేసు దఖలుపరిచి వున్నారు. కావునమీరు 2-2-77 తేదీ ఉదయం 11 గంటలకు కోర్టులో హాజరై సమాధానం యివ్వవలెను.

పైన పేర్కొన్న తేదీన మీరు కోర్టుకు హాజరు కానియెడల కేసు విచారించి మీ పరోక్షంలో నిర్ణయించబడును.

కోర్టు అనుమతిన

ఎస్. వెంకటరెడ్డి,

అడ్వొకేట్.

జీవన ప్రవాహం

నుండి దిగకుండానే.

శరత్ వారు. ఇంట్లోకి రాకుండానే వెళ్ళిపోతారా! మా నాన్నగారికి ఈ విషయం తెలిస్తే నన్ను తిడతారు.

రండి! కొంచెంసేపు కూర్చొని వెళ్ళవచ్చు అంటూ లోపలికి నడిచింది చైతన్య.

శరత్, చైతన్య నను వరిస్తూ ఇంట్లోకి నడిచారు.

హాలులోకి రాగానే చిన్నత్తయ్య ఎదురుపడింది

చైతన్య! వచ్చావా: మాతెవరికి తెలియకుండానే పెళ్ళిచేసుకొనివచ్చావా.

ఈకాలపు పిల్లలు మరీ బరి తెగించి పోయారు! మీవట్టుగా ఉంది ఇంట. చిలకాగోరింకల్లాగా. లోపలికి రండి అంటిల్య య్యపండకం చదువుతున్నట్లు

అత్తయ్యా! అంటివైతన్యహాలంతా దద్దరిల్లేలా పిలయాన్ని తెలుసుకొని మాట్లాడండి. కాలుజారితే తీసుకోవచ్చు కాని నోరుజారితే ధాలాకష్టము.

ఈయన నాన్నగారి స్నేహితుని కొడుకు. నాకు చైల్డ్ పరిచయం అయ్యాడు. అంతే. నీ ఊహాగానాలతో మా ప్రాణాలు తియ్యకు అంది చైతన్య చేతిలో సూటుకేసుక్రిందపడేసి సోఫాలో కూర్చుంటూ, ఎదుట సోఫా చూపిస్తూ కూర్చోండి శరత్‌చంద్రగారు అంది చైతన్య.

అత్తయ్యా: నాన్నగారేరి.

స్నానం చేస్తున్నారు. అదిగో వస్తున్నారు అంటూ వంటగదిలోకి వెళ్ళింది

చైతన్య సోఫాలో నుండి లేస్తూ ఈయన మీ మిత్రుడి అబ్బాయట.

మీరు మాట్లాడుతూఉండండి. నేను స్నానంచేసి వస్తానంటు వంటగదికేసి నడిచి—]

అత్తయ్యా! వాళ్ళకు కాఫీ పంపించు అంటూ స్నానాల గదికేసి నడచింది చైతన్య.

'నీ పేరేమిటన్నావు అబ్బాయి'

నేనేమీ అనలేదండి అన్నాడు శరత్ అమాయకంగా.

'ఓహో గడుసువాడివే' అనినవ్వాడు పురుషోత్తమరావుగారు.

కాఫీ తెచ్చినావిడను చూపిస్తూ ఈమె నా రెండో చెల్లెలు కనకదుర్గ.

మొదటి చెల్లెలు మైనున్నగురువారము నాడువెళిపోయింది. అందుకే చైతన్యను రమ్మని టెలిగ్రాం ఇచ్చాను.

ఏమిటో ఈ జీవితాలు. పీటిమీది బుతగలు. మృత్యువు వచ్చి మీదపడే వరకు తెలియదు.

ఈరోజు చూసినవాళ్ళు రేపు ఉండటములేదు. సృష్టి ఎంత చిత్రమనిపిస్తోంది.

ఏమిటో నాగోడవతో నిన్ను విసిగిస్తున్నాను అన్నారు పురుషోత్తమరావు గారు శరత్ వైపు తిరుగుతూ.

మీరు విచారించకండి. అందరమూ పోవలసిన వాళ్ళమే. ఇవ్వాళకాకపోతే రేపు. మనం ఎంత బాధపడ్డా పోయిన వాళ్ళరాదు అన్నాడు శరత్.

ఆఁ అన్నట్లు నా గురించి చెప్పటమే మరిచాను. నా పేరు శరత్‌చంద్ర. హైదరాబాద్‌లొడాక్టరుగావనిచేస్తున్నాను. మేచిన్నవాటి మిత్రుడు కోటేశ్వరరావు బహుశా మీకు గుర్తుండి ఉండవచ్చు. వారు మా నాన్నగారు అని అన్నాడు శరత్.

ఓహో! కోటేశ్వర్రావు కొడుకువా! మరి చెప్పవేం:

వాడు నేను చిన్నప్పుడు ప్రాణానికి ప్రాణముగా ఉండేవాళ్ళము.

ఓహో! ఆ రోజులే వేరు. చెలువులో ఈతకొట్టటం, చింతచెట్లెక్కటం ఏఏనిచేసినా ఇద్దరంకలసి చేసేవాళ్ళం. నీవు కోటేశ్వర్రావు కొడుకువా అంటూ శరత్‌ని కౌగలించుకొన్నారు పురుషోత్తమరావుగారు.

కొంచెముసేపు మాట్లాడిన తరవాత 'వస్తానండీ' అంటూ శరత్ లేచారు.

మంచివాడివే. ఈ రోజు ఇక్కడుండి రేపు వెళ్ళదువుగాని అంటూ శరత్‌కి మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండా వంటగదికేసి నడచి—

దుర్గా! భోజనం ఏర్పాట్లుచూడు అంటూ చెల్లిని పురమాయించాడు.

చూడు బాబూ! స్నానాలగది అక్కడుంది. స్నానంచేసిరా! ప్రయాణ బడలిక తీడుతుంది.

శరత్ స్నానము, భోజనముచేసి. సాయంకాలము వరకు ఆనందముగా వాళ్ళతో గడిపి.

నేని వెళ్తాను. నన్ను అపకండి. మిత్రులు ఎదురుచూస్తుంటారు. మీ మాట త్రోసిపేసినందుకు మరోలా భావించకండి అన్నాడు శరత్ వినయముగా చేతులు జోడించి.

మంచిదోయ్! హైదరాబాద్‌లోనేగా నీ వుండేది. అప్పుడప్పుడు మా ఇంటికి వస్తూండు.

"వస్తానండీ చైతన్యగారు"అన్నాడు శరత్ చైతన్య వైపు చిలిపిగా చూస్తూ.

చైతన్య సిగ్గుతో మొగ్గలా నవ్వుతూ అప్పుడప్పుడూ వస్తూఉండండి అంది.

శరత్ కనుమరుగయ్యేంత వరకు చూసి ఇంట్లోకి వచ్చింది.

రాత్రంతా శరత్ రూపమే తన కళ్ళలో మెదలసాగింది.

ఆ విధముగా పరిచయమై క్రమక్రమంగా. దినదిన ప్రవర్ధమానంగా మొగ్గగా వున్నించి వికసించి, పరిమళించి, శరత్—చైతన్యల స్నేహం ప్రేమగా మారింది.

దానికి పురుషోత్తమరావుగారి అంగీకారము తోడయింది.

పెద్దల అంగీకారం అయిన తరువాత ప్రేమ పెళ్ళిగా మారటం ఎంత సేపు. అదే జరిగింది శరత్ చైతన్యల విషయంలో.

శరత్‌తో చైతన్య వివాహము నిశ్చయమైంది పెద్దల సమక్షంలో.

ఆనాడు శరత్—చైతన్యతో-

"చైతన్యా. నాకు రెక్కలుంటే ఆకాశములో ఎగిరిపోవాలని ఉంది అన్నాడు చైతన్య కళ్ళలోకి పాలవళ్ళంగా చూస్తూ.

ఆ మాట ఏ దుర్ముహూర్తాన అన్నావో అదే నిజమయింది.

ఆ రోజు..... ఆ రోజు.....

హుం భగవాన్! ఏ కన్నెపిల్ల తీపి తలంలోకి రావద్దు అలాంటి భయంకరమైన రోజు

చైతన్య బుర్రలో ఆలోచనలు గిర్రున తిరుగుతున్నాయి. కళ్ళలోని అశ్రువులు ఏకధారగా కారిపోతున్నాయి చైతన్య సోఫాలో తలపట్టుకొని కూర్చుంది. తలపట్టుకొన్న తల నిండా గొట్టుకొన్న వదలని ఆలోచనలు చైతన్యను తరిమి తరిమి కొడుతున్నాయి.

చైతన్య తలమించి స్నానముచేసి శరత్‌కి ఇష్టమైన పింక్ కలర్ పారన్ నైలెక్స్ చీర కట్టుకొని, అదే రంగు బౌకెట్టు నేసుకొని మెడలో ముత్యాల హారముతో గాలికి ఎగిరెగిరి పడుతున్న జుట్టును విసురుగా వైకి త్రోసుకొంటూ శరత్‌కై నిరీక్షిస్తూంది.

ఆ నిరీక్షణలో క్షణం ఒక యుగమై పోయింది.

అబ్బా! ఇంకా రాలేదేంటి పది గంటలకే వస్తానన్న శరత్ పదకొండు అయినా రాలేదేం.

నిశ్చయతాంబూలం నాటికిచీర కొనాలట. నేను రేపు పదిగంటలకే మీ ఇంటికి వస్తాను. రెడీగా ఉండు. ఇద్దరము వెళ్ళి పెళ్ళి చేద్దాము. ఏమంటారు మహారాజీగారు అన్నాడు శరత్ నిన్నసాయంత్రము ఇంటికివచ్చినప్పుడు

చిత్రము! మహారాజుగారూ తమరి ఆజ్ఞ అంటి కాను.

అబ్బ 11-30 అయింది ఇంకారాలేదు. ఇంట్లో నుండి గేటువరకు. గేటు నుండి ఇంట్లోకి నడుస్తున్న చైతన్యను చూసి. పురుషోత్తమరావుగారు ఎందుకమ్మా అంత కంగారు. వస్తాను అన్నవాడు రాడా. ప్రెసెంట్స్ ఎక్కువ మంది ఉన్నారేమో. వస్తాడు నీవు లోపలికిరా.

తన మనసులోని మాట గ్రహించినందుకు చైతన్య సిగ్గుపడింది.

నేను అందుకొరకు కాదు పోస్టుమ్యాన్ వస్తాడేమోనని అంటూ తన గదిలోకి వెళ్ళింది.

పురుషోత్తమరావుగారునవ్వుకొన్నారు

ఒంటిగంట ప్రాంతములో శరత్ ఫ్రెండ్ చెమటలు కక్కుకుంటూ వచ్చి పురుషోత్తమరావుగారూ అంటూ వరండాలో మంది కేక పెట్టాడు.

గదిలో చదువు కొంటున్న చైతన్య, హాల్లో నిద్రపోతున్న పురుషోత్తమరావుగారు వరండాలోకి వచ్చి ఏమిటి? అన్నారు ఏక కంఠముతో.

మరే! మరే! మన శరత్ స్కూటర్ మీద వస్తుంటే-

స్కూటర్ మీద వస్తుంటే?

యాక్సిడెంట్ అయింది.

ఉస్మానియాలో చేర్చారు.

మీ పేరు కంవరిస్తుంటే వచ్చాను, వెంటనే రండి అంటూ గబగబ చెప్పి, వచ్చినంత వేగంగా వెళ్ళిపోయాడు.

ఆ మాటతో పురుషోత్తమరావుగారు, చైతన్య విశ్వస్తులైపోయారు.

కొన్ని నిముషాల తరవాత పురుషోత్తమరావుగారు తేరుకొని రా! చైతన్యా అంటూ బయటకు పడిపించారు.

హాస్పిటల్‌కి ఎటా చేరారో కూడా చైతన్యకి తెలియదు.

వంటి నిండా కట్లతో బెడ్‌పైన పడుకోబెట్టి డాక్టర్స్ గ్లూకోస్. ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు:

చైతన్య ఏడ్వసాగింది.

డాక్టర్స్ పురుషోత్తమరావుగారితో ఈ రాత్రి గడిస్తేగాని చెప్పలేమంటున్నారు.

పురుషోత్తమరావుగారి కళ్ళు నిండుకొన్నాయి.

చైతన్య కట్టుకొన్న ఆశాసౌధాలు కూకటి వ్రేళ్ళతో కూలిపోతున్నాయి.

శరత్, చైతన్యలను చూస్తూ— భగవాన్! ఈ ప్రేమజీవులను విడదీయకు అంటూ చేతిమాటలతో కళ్ళు తుడుచుకోసాగారుపురుషోత్తమరావుగారు.

చైతన్యా! అంటూ నీరసంగా మూలిగారు శరత్.

ఏమిటండీ! అంటూ బెడ్ దగ్గరకు వెళ్ళింది చైతన్య.

నీకు అన్యాయం అయిపోయింది. నేను బ్రతకలేను. ఇక కొద్ది క్షణాలే బ్రతికేది. నీ జీవితం మూడు పువ్వులు ఆరుకాయలుగా విలసిల్లాలి. నావల్ల నీ జీవితం మోడుబారటానికి వీలులేదు. అలా అని నాకు ప్రమాణం చెయ్యి అన్నాడు అతికష్టంమీద చేయిజాపుతూ.

శరత్! నన్ను చిత్రవధ చెయ్యకు. నీవు లేని నా ఈ జీవితం అడవిలో గాచిన వెన్నెల. నీతోటే నాజీవితం.

చైతన్యా! నీవు అలా మాట్లాడకు నీవు నామాట వినకుంటే నా ఆత్మ శాంతించదు. నా చేతిలో చెయ్యి వేయి అన్నాడు శరత్.

చైతన్య శరత్ చేతిలో చెయ్యి వేసింది. చైతన్య చేతుల్ని తన గుండెలపై చేసుకొని అలాగే ప్రాణము వదిలాడు శరత్.

చైతన్య నిర్జీవప్రతిమ అయిపోయింది కొన్ని క్షణాలపాటు.

(ఇంకా ఉంది)

కన్నీటి వ్యాఖ్యానం

ఈ విషాద వీధిలో
కోరికల కారకలు తునుకు తీస్తున్నాయి.
దురదృష్టరాహువు నన్ను కబళించింది.
అవిశ్వాసాల నీలినీడలు
అంతరాన్ని కప్పివేస్తున్నాయి
నా సంకల్ప క్షీరం విరిగిపోయింది.
విధి—
నా గుండెపై దారల కొంతల
బంధరాళ్ళను నడచింది
అంధకారపు తుపాను చెలరేగింది
అలజడి చెన్నంటి తరుముకొస్తుంది.
పిక్క. చచ్చి ఆశ యెగిరి పోయింది
రెక్క. విచ్చి ఆప్లోదం యగిరి పోయింది.
ఎవరి ఆశ్రయ భద్రం నీడ లేదు
ఎవరి ప్రోత్సాహ చేయూత కానలేదు
వరాళం నన్ను చూసి పక్కున నవ్వింది.
నేడు—
నా జీవితానికి కన్నీళ్ళు
భాష్యం చెప్తున్నాయి

ఆసాని కృష్ణ

లఘుపరిశ్రమలకు అపరిమితఅవకాశాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లఘు పరిశ్రమల సత్వరాభివృద్ధికి అన్ని జిల్లాలలో 1974 మేలో రిజిస్ట్రార్ ఉద్యమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ విషయంలో ప్రజల నుండి మంచి ప్రోత్సాహం లభించింది. ఈ ఉద్యమ కాలంలో లఘు పరిశ్రమల రంగంలో 36 కొత్త పెట్టుబడితో 4,800 కొత్త పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేశారు. ఇందువల్ల 38 వేల మందికి ఉపాధి సౌకర్యాలు లభిస్తున్నాయి. అంతేగాకదు. 140 లక్షల పెట్టుబడితో కూడిన వెయ్యికి పైగా చిన్న చిన్న వ్యాపారాలను కూడా చేపట్టారు. దీనివల్ల 2,400 మంది విద్యావంతులైన నిరుద్యోగులకు ప్రయోజనం కలిగింది. రెండు కోట్ల వాటా పెట్టుబడి ధనంతో కూడిన 606 యూనిట్లు అప్పుడే ఉత్పత్తిని ప్రారంభించాయి. కేంద్ర ప్రభుత్వ

పగపట్టినప్రకృతి

ఎస్.పి. లక్ష్మీనారాయణరావు

చేతికందినకూడు నోటికందకపోయే
గడ్డవోలే తుపాన్‌వచ్చి తన్నుకుపోయే
పంటనీరులు మంటకలిసే
బక్క రైతుల నిట్టూర్పులు
మింటికెగసె

తుపాన్ చేసిన కీలకత్వమా!
ప్రకృతి చూపిన రాడసత్వమా!
విధిచేసిన వికటాట్టహాసమా!
అయ్యో! ఎంత దారుణం
జరిగింది కదా
పరిశపించిపోతుంది బాధతో నా ఎద
ఒక్కటా రెండా 30 లక్షల టన్నుల
ధాన్యం
అంతా అయిపోయింది సర్వనాశనం
పెంచినట్టే పెంచింది ఇన్నాళ్ళే
మరి నిలువున ముంచింది ఆ నీళ్ళే
మూడుసార్లు దెబ్బమీద దెబ్బకొట్టింది
కనివట్టిన రివోళి వెన్నుపోట
పొడిచింది

కూడులేక గూడులేక
ఈ పొరనష్టాన్ని చూళ్ళేక
నగంచచ్చి నీల్గుతున్నారు
బాధలో మూల్గుతున్నారు
అన్నపూర్ణకా యీ ఆపద
ఆంధ్రదేశానికా యీ ఆపద
వద్దు వద్దు అలా జరగొద్దు
నెతలారా, దాతాలారా
దయామయులారా, దర్మాత్ములారా
మానవత్వానికిది మంచి తరుణం
చేయూత నివ్వడం మన విద్యుక్త
ధర్మం

ఉపాధి పెంపుదల కార్యక్రమం క్రింద రాష్ట్రంలో 7610 యూనిట్లను నెలకొల్పారు. ఇందువల్ల 27,762 మందికి ఉపాధి లభిస్తుంది. పరిశ్రమల శాఖ, ద్యాంతులు యితర సంబంధిత ఆర్థిక సహాయక సంస్థలు అక్కడికక్కడే సమష్టి మంజూరీలు యివ్వడానికి వీలుగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన పెంపుదల కేంద్రాలకు వత్తిం చేవిధంగా ఒక క్రొత్త ఉపాధి పెంపుదల ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఇంతవరకు 16 జిల్లాలలో 2672 కేసులకు మంజూరీ లభించింది.

రాష్ట్రంలో గత సంవత్సరంలో హైద్రాబాదులోని భారత భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమ హిందూస్తాన్ విమాన నిర్మాణ పరిశ్రమ, విశాఖపట్నంలోని హిందూస్తాన్ నౌకా నిర్మాణ పరిశ్రమ, భారత భారీ ఫలకాల పరిశ్రమ వంటి ప్రధాన పబ్లిక్ రంగ పరిశ్రమలకు, విశాఖపట్నంలోని కాల్‌టెక్స్, కోరమండల్ ఎరువుల పరిశ్రమవంటి ప్రైవేటు రంగ పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలను అభివృద్ధి పరిచేటట్లు

వీలుగా గత సంవత్సరం పరిశ్రమల శాఖలోని అనుబంధ పరిశ్రమల విభాగం వారు ప్రధాన కృషిని ప్రారంభించారు.

రాష్ట్రంలోని లఘుపరిశ్రమల యూనిట్లకు ఆర్థిక వనరులను సమీకరించడానికి, తద్వారా లఘు పరిశ్రమలను త్వరితగతిని అభివృద్ధి పర్చడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసింది.

పబ్లిక్‌రంగంలో ప్రధానఆర్థిక సహాయక సంస్థ అయిన ఈ కార్పొరేషన్ లఘుపరిశ్రమల రంగంలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి అనేక మంది బహుళార్థక పారిశ్రామిక వేత్తలకు సహాయపడుతున్నది. 442 యూనిట్లకు మొత్తం ఎనిమిదికోట్ల 12 లక్షల మేరకు ఆర్థిక సహాయాన్ని ఈ కార్పొరేషన్ మంజూరు చేసింది. వివిధ జిల్లాలలో నిరంతర పారిశ్రామిక ఉద్యమాలను నిర్వహించిన కారణంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ఈ కార్పొరేషన్ సహాయం అందుతున్నది.

మౌలిక సౌకర్యాల

కార్పొరేషన్

రాష్ట్రంలోభారీ,మధ్యతరహాపరిశ్రమల తోపాటులఘుపరిశ్రమలనుకూడాఏర్పాటు చేసి అభివృద్ధిపరచే ప్రధాన లక్ష్యంతో ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేయబడింది. దాదాపు అన్ని జిల్లాలకు వర్తించే 36 పారిశ్రామిక వాడలు, 24 పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలపై ఈ కార్పొరేషన్ పర్యవేక్షణ వహిస్తున్నది. అనుబంధ పారిశ్రామిక వాడల కార్యక్రమం క్రింద రామపంద్రాపురంలోని భారత భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమతో 18 షెడ్డులను ఈ కార్పొరేషన్ నిర్మించింది. 1975 నవంబరు నుండి అవి పనిచేస్తున్నాయి. అనుబంధ వస్తువుల ఉత్పత్తి చేపట్టడానికి 16 షెడ్డులను అప్పుడే ఈ పరిశ్రమలోని ఉద్యోగులకు కేటాయించారు.

పారిశ్రామిక వాడలలో 578 షెడ్డులు ఉన్నాయి. ఈ యూనిట్లలో 82 కోట్ల విలువచేసే వస్తువులు ఉత్పత్తి అయ్యాయి. దాదాపు 14 వేల మందికి ఉపాధి కల్పించాడు. దానికితోడు రాష్ట్రంలోని పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలలో ఇంతవరకు 700 ప్రయివేట్ యూనిట్లు ఏర్పాటు అయ్యాయి. పటన్‌చెర్వులోని పారిశ్రామికాభివృద్ధి ప్రాంతాలలో గణనీయమైన స్థాయిలో లఘుపరిశ్రమలను ఏర్పాటు చేసుడంలో అది ఎంతోమందిని ఆకర్షిస్తున్నది. ఈ ప్రాంతంలో 61 పరిశ్రమలకు 720 ఎకరాల విస్తీర్ణాన్నికేటాయించారు. ఈ పరిశ్రమలలో 75 కోట్లు పెట్టుబడి పెడుతున్నారు. ఇందువల్ల 5740 మందికి ఉపాధి సౌకర్యాలు లభిస్తాయి.

ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్

రాష్ట్రంలో సమష్టిప్రాతిపదికగాను, వ్యక్తిగాను లఘుపరిశ్రమలను ఏర్పాటు చేసి పెంపొందించడంలో ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ కీలకమైన పాత్ర వహిస్తున్నది. ఈ కార్పొరేషన్ ఇంతవరకు 181 లక్షల పెట్టుబడితో కూడిన 65 పథకాలను మంజూరు చేసింది. ఈ విధంగా రాష్ట్రంలో కార్పొరేషన్ల ద్వారాను ఇదివరకే తీసుకున్న ప్రోత్సాహక చర్యలద్వారాను అధిక సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు కావడానికి అపారమైన అవకాశాలు ఏర్పడ్డాయి. ఇందువల్ల గణనీయంగా ఉపాధి సౌకర్యాలు పెరిగి నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి దోహదం తలుగుతున్నది.

సర్వేజనాస్సుఖినోభవంతు

(శేష పేజీ తరువాయి)

మళ్లీ గుర్తు చేసాడు నీరసం. "నేను చెప్పింది మర్చిపోతే మీవాన్ని కూడా మర్చిపోయినట్లే" ఓ తే వెళ్లివస్తావా నీరసం అంటూ తానే పంపించి కుర్చీలో కూర్చున్నాడు సన్యాసిరావు.

సర్వాంతర్యామికి సన్యాసిరావును చూస్తుండగానే ఒకే నవ్వు వచ్చింది. "ఓరేయ్ సన్యాసి మొన్న నీరసంగాడివై నేను చేసిన కంప్లైంటు ఏమయినట్టు. దానిపై ఏదైనా రాబట్టావా లేదా" అన్నాడు సర్వాంతర్యామి. "ఓరేయ్ సర్వాంతర్యామి అంత తెలివితక్కువ వుద్దమ్మను కాదురా. వాడి ఉద్యోగమే పోతుందన్న బెదరింపులో వెయ్యి రాబట్టగలిగాను" అన్నాడు సన్యాసిరావు. "బతే ముందుగా చెప్పవేం. మరి నావాటా" అన్నాడు సర్వాంతర్యామి.

"ఓరేయ్ సర్వాంతర్యామి ఎప్పుడు డబ్బు—డబ్బు—డబ్బు నీకు మహా డబ్బు సిచ్చిరా. ఏదైనా జలసా మాటలు మాట్లాడతావేమోనని నేనేనుకుంటే మళ్ళీ ఆ పాడు డబ్బు మాటెందుకు. బొనుగాని సర్వాంతర్యామి నిన్న ఇంటర్ ప్యూకు వచ్చిన అమ్మాయి ఎలాగుందంటావు. ఆమ్మాయిని చూస్తుండగానే ఇంటర్‌ప్యూలో అడిగే ప్రశ్నలు మర్చి అలాగే చూస్తుండిపోయాను. ఈ ఆఫీసులో ఇంతమంది అందెగాళ్లెలు ఉన్నారుకాని అలాంటివాన్ని ఎన్నడూ చూడలేదు. మా పక్కింట్లో యీ మధ్యనే కాపీచేసి ఎవరో ఒక మహాత్ముడు వచ్చాడు. వాడి భార్య యీ రోజే నాకంట పడింది. దాని అందానికి నిన్న వచ్చిన ఆ దిగంబరి అందానికి ఉడిక్కిరి బిక్కిరిఅవుతున్నాననుకో, చక్కెర ఫ్యాక్టరీ చెఱుకుగడల రసమంతా పీల్చి, పిప్పి ఎలా ఐయట పడి లేస్తుందో అలా నా జీవితంలో ఎందరినో చుచి చూశానుకాని నిన్న వచ్చిన దిగంబరి లాంటిదాన్ని కనీసం చూడనైనా లేదు.

"సన్యాసీ! నీ సన్యాసి బుద్ధులు పోనిచ్చుకోవుగదరా. అది దిగంబరి. ఎవరనుకున్నావు. నీరసంగాడు లేదు వాడి కోడలురా. కొడుకు రోడ్డుపై ఉద్యోగం కొరకు రోజూ తిరుగుతుంటాడు. వాడి పేరు మర్చిపోయాను కాని వాడు వచ్చి రెండు. వాడు చదువుకునే రోజుల్లో యీ దిగంబరిని ప్రేమించాడట. పెళ్ళి కూడా చేసుకున్నాడు. వాడిపెళ్ళాంపేరా ఆ దిగంబరి."

"వాడెవడో కాదురా నిలిల్. వాడి కొరకేరా నీరసంగాడు ఉద్యోగం కోసం పొద్దస్తమానం ఆఫీసుచుట్టూ ప్రదక్షణం చేసి పోతాడు" "సర్వాంతర్యామి ఏది ఏమైనా నిన్న దిగంబరిని చూడడంతోనే సర్వదినంలా గడిచి పోయిందనుకో"అన్నాడు సన్యాసిరావు.

"ఒరే సన్యాసీ అవిద ఇక్కడనే ఉందా ?"

"సర్వాంతర్యామి అదిపోయి సంవత్సరం స్నరయింది."

"బతే ఈడుమీద ఎనుపోతును వదిలేసినట్టు కొంపదీసి పట్నంపై వదిలేసిందా ఏమిటి."

"సర్వాంతర్యామి దాని అచారాలు నాకు నచ్చవు. నాఅచారాలు దానికి నచ్చవు. ఒక్కమాటలో చెప్పాలంటె అది తూర్పు నేను పడమర" అంటుండగానే అలెండర్ ఆటంకం రావడంతో సన్యాసిరావు, సర్వాంతర్యామిల ప్రసంగానికి అంతరాయం కలిగింది. మిమ్మలను కలిసిపోవాలని ఎవరో అడమనిషి వచ్చిందిసార్ అన్నాడు అలెండర్ ఆటంకం. అదా అనిగానే సన్యాసిరావు కుర్చీలోంచిలేచి నిలబడ్డాడు. సర్వాంతర్యామి నీవు సాయంత్రం మళ్ళీరా తీరికగా మాట్లాడుకోవచ్చు. అప్పటి వరకు దిగంబరిని కలిసే ప్లాను వేసుకురా నీకు పుణ్యముంటుంది. బహుశా నేనంగా బడువందలు యిస్తాను. వెళ్ళివస్తావా అంటు సన్యాసిరావే ముందుగా కుర్చీలోంచి లేచాడు. సర్వాంతర్యామిని పంపించి ఆమెను రమ్మన్నట్టుగా ఆటంకంతో చెప్పాడు సన్యాసిరావు.

వనిత కుర్చీలో ఉన్న సన్యాసిరావును చూస్తుండగానే మువ్వయి సంవత్సరాల క్రితం జరిగినవో. ఎలాంటివో, ఎలా ఉండేదో గుర్తుకువచ్చింది. తాను బతకు దారిలో కావలసిన పరిస్థితి కల్పించిన మహాపురుషుడు సన్యాసిరావు కళ్ళలోకి చూసి నేలపై దృష్టి మళ్ళించింది.

సన్యాసిరావు వనితను చూడగానే చేతులొనుండి కలం నేలపై కోపంతో పడిపోయింది. ప్యాన్‌ను చూసేసరికి వెక్కిరించేదానిలా ఆగిపోయింది. తనను అసహ్యించుకొన్నట్లు కర్చిఫ్ తనను వదిలేసింది. అక్కడఉన్న పరిస్థితులు సన్యాసిరావుకు అర్థంకాలేదు. గడియారం చూసుకొనేసరికి రెండు గంటలు కావస్తుంది. ఒక్కనిమిషం ఉన్నా పరిస్థితి విషమించక పోతుందని కుర్చీలోంచి లేచాడు. కారు డ్రైవర్‌ను పిలుస్తూ కారులో కుర్చున్నాడు. కారు ఆఫీసును వదిలి వెళ్ళిపోయింది.

తనను ప్రేమించి, మోసగించిన వ్యక్తిని యారోజైనా చూసినందుకు వనిత కన్నీళ్ళతో ఆఫీసర్ సన్యాసిరావు గదిలోంచి బయటకు వచ్చేసింది.

సాయంత్రం మూడుగంటలు కావస్తుంది. సన్యాసిరావు కారుచప్పుళ్ళతో ఆఫీస్‌రూమ్ దగ్గర పదిమంది చేతులు జోడించారు. సన్యాసిరావు గదిలోకి వెళ్ళిపోయాడు. సన్యాసిరావును పదిమంది అనుసరించారు. సన్యాసిరావు కుర్చీలో కూర్చొని ఏమిటీ అన్నట్టు వారివంక చూసాడు. ఆ పదిమందిలోంచి దొర యాదాదికింద యింకో దొర ఉండేవారు. అయన ఉన్నప్పుడు కానవసులయ్యాయి. మా పూరి రోడ్డు కొరకు బదు వేలు ఇచ్చామంగానే పదిహేనువైళ్ళే పోయించారు. పోయించిన రోడ్డు ఎంతమంచిగుందనుకున్నారు అయన సల్లంగుండ నచ్చిచేసిం అతి కనుపున పుడతాం. మొత్తం పోయించక ముందే బదిలీ అయిపోయారు. ఇంకా మిగిలింది ఏడు పోయిత్తే రోజు మీ పేరు చెప్పుకు బతుకుతాం"అన్నాడు.

మరొకరు సన్యాసిరావు దగ్గరకు వెళ్ళి రెండేలు సన్యాసిరావు దగ్గర ఉంచారు. సన్యాసిరావు కళ్ళు చెదిరిపోయాయి. యీ డాన్స్ పోతే దొరక దనుకున్నాడు. రెండువేలపై ఓ పుస్తకముంచి వారివంక చూస్తూ" మీ